

బిజెపిని ఓడిద్దాం..రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మెయిన్‌లో

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 07 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

# ఇష్టానుసారంగా ధాన్యం కేటాయింపులు

**రూ. 50లక్షల విలువైన మిల్లులకు కోటల్లో ధాన్యం**

**ఆ మిల్లర్ల పట్ల అధికారులకు అంత మక్కువేందుకు..?**

**ప్రజాపక్షం/ సూర్యాపేట ప్రతినిధి:** కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) కోసం ఇష్టానుసారంగా మిల్లర్లకు కేటాయిస్తున్నారు. రూ.50 లక్షల విలువ చేయని రైస్ మిల్లులకు కోట్ల విలువైన ధాన్యాన్ని కేటాయించడం పలు విమర్శలకు తావిస్తుంది. అధికారులు ప్రభుత్వ నిబంధనలకు తుంగలోతొక్కి ఆ మిల్లర్లకు ధాన్యం కేటాయించడంలోని ఆంతర్యం అంతుపట్టడం లేదు. దీంతో ఆ మిల్లర్ల పట్ల అధికారులకు ఎందుకంత మక్కువ అనే చర్చ తోటి మిల్లర్లు చర్చించుకుంటున్నారు. ఈ యాసంగిలో జిల్లా వ్యాప్తంగా రైతులు 385459 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా 3.35లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రభుత్వం జిల్లాలో 221 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఏప్రిల్ 1 నుండి ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారులు 38 రైస్ మిల్లులకు సిఎంఆర్ కోసం కేటాయించడం జరిగింది. గతంలో అధికారులు 60 మిల్లులకు ధాన్యం కేటాయించగా అనేక మంది మిల్లర్లు వారికి అప్పగించిన ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్‌ను ప్రభుత్వానికి తిరిగి అప్పగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారికి ఈ సీజన్‌లో ధాన్యాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు కేటాయించలేదు. ఇంత వరకు బాగానే ఉన్న అధికారులు కేటాయించిన 38 మిల్లుల్లో పది మిల్లుల అతి చిన్న మిల్లులు కావడం గమనార్హం. వీటి కేపాసిటి వన్ టన్ కాగా మొత్తం మిల్లు, మిల్లు ఆవరణ స్థలం అంత కలుపుకోని రూ. 50లక్షల విలువకు మించి ఉండవు. ఇలాంటి మిల్లులకు రైతుల నుండి సేకరించిన కోట్లాది రూపాయల విలువైన వరి ధాన్యాన్ని సిఎంఆర్ కోసం కట్టబెడుతున్నారు. ఉదాహరణకు జిల్లాలోని సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్ పహడ్ మండల పరిధిలోని మాచారం గ్రామ సమీపంలోని ఓ రైస్ మిల్ (దీని కేపాసిటి వన్ టన్) కాగా రైస్ మిల్లు మొత్తం విలువ రూ. 50లక్షలకు మించి ఉండదు. ఈ మిల్లుకు అధికారులు గత రబీ, ఖరీఫ్ సీజన్‌లో ధాన్యాన్ని సిఎంఆర్ కోసం కేటాయించారు. గత రబీ సీజన్‌లో 26843.60 క్వింటాల ధాన్యాన్ని అధికారులు కేటాయించగా ఇందులో నేటికి ఒక గింజ కుడా సిఎంఆర్ ప్రభుత్వానికి అప్పగించలేదు. ఇప్పటికే సంవత్సర కాలం గడవడంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మిల్లర్లకు కేటాయించిన ధాన్యం పక్కదారి పట్టిందని తనిఖీలలో గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిన ధాన్యాన్ని టెండర్ల ద్వారా తిరిగి తీసుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. దీనిలో భాగంగా గత రబీలో ఈ మిల్లుకు కేటాయించిన ధాన్యాన్ని టెండర్ దారులు వారి నుండి రికవరి చేసుకోవాల్సి ఉంది. దాదాపు రూ. 6కోట్ల ధాన్యాన్ని ఈ మిల్లు యజమాని నుండి టెండర్ దక్కించుకున్న వారు వెనక్కి తీసుకోవాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే గత ఖరీఫ్ సీజన్‌లో ఇదే మిల్లు జయమానికి అధికారులు 2301.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించారు. ఇందులో నేటి వరకు కేవలం వన్ ఎసికే (290) క్వింటాల బియ్యం మాత్రం ప్రభుత్వాన్ని తిరిగి అప్పగించారు. ఈ ధాన్యానికి సంబంధించి ఇంకా 54 ఎసికేల బియ్యం ప్రభుత్వాన్ని బాకి పడి ఉన్నారు. దీని బకాయి మొత్తం రూ. 5కోట్ల పైమాటే. ఇప్పటికి ఆరు నెలలు గడిచిన ప్రభుత్వానికి కోట్లలో బాకిపడి ఉన్నారు. సదరు మిల్లు యజమానికి ఈ సీజన్‌లో ప్రస్తుతం ధాన్యం కేటాయించకున్నా తమ మిల్లుకు ధాన్యం కేటాయించాలని సదరు మిల్లు యజమాని అధికారుల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లాలోని కోదాడ, నేరేడుచర్ల ప్రాంతంలో ఇలాంటి అనేక మిల్లులకు అధికారులు ధాన్యం కట్టబెడుతున్న సిఎంఆర్ రికవరీ మాత్రం చేయలేకపోతున్నారు. ఇప్పటికే జిల్లాలోని అనేక మంది పెద్ద మిల్లర్లు సిఎంఆర్ అప్పగించకపోవడంతో వారిపై కేసులు నమోదు చేసి మిల్లులను సీజ్ చేసిన నేటికి రికవరీ జరగలేదు. దీంతో ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లుతుంది. అంత పెద్ద మిల్లర్ల నుండే సిఎంఆర్ రికవరీ చేయలేని అధికారులు అతి చిన్న మిల్లులకు ధాన్యం కేటాస్తున్న అధికారులు వారి నుండి ఏలా సిఎంఆర్ రికవరీ చేస్తారన్నది ప్రశ్నగా మారింది.





**ఆ మిల్లర్ల పట్ల అధికారులకు అంత మక్కువేందుకు..?**

రూ. 50లక్షల విలువ చేయని మిల్లుల పట్ల అధికారులు కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని కేటాయించేందుకు ఎందుకు మక్కువ చూపుతున్నారన్నది అంతు చిక్కడం లేదు. అధికారుల తీరుపై జిల్లాలోని మిల్లర్లు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. చిన్న మిల్లర్ల నుండి కొంత మంది అధికారులు లక్షల్లో డబ్బులు తీసుకోని కోట్లాది రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని వారికి అప్పనంగా అప్పగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతల వత్తిళ్ళ మేరకు ఈ మిల్లులకు ధాన్యం కేటాయించారని మరి కొంత మంది చెబుతున్నారు. ఏదిఏమైన అధికారులు ప్రభుత్వ ధాన్యాన్ని ఇష్టానుసారంగా కేటాయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టాల్సి ఉంది.

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం



వివరాలు మెయిన్ లో

# తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనసూయరాములు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్‌గా శాగంటి అనసూయ రాములు, వైస్ చైర్ పర్సన్‌గా కేసిడి సరళలు ఎన్నికయ్యారు. గతంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం తీర్మానం పెట్టగా నెగ్గిన విషయం తెలిసిందే. దీంతో శనివారం సూర్యాపేట ఆర్డీవో మధుసూదన్‌రావు సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి శాసన సభ్యులు మందుల సామేల్ హాజరయ్యారు. 15 మంది కౌన్సిలర్లుకుగాను 12 మంది కౌన్సిలర్లు హాజరు కాగా ఎక్స్ అఫియో సభ్యులుగా కూడా హాజరయ్యారు. దీంతో 8వ వార్డు కౌన్సిలర్ శాగంటి అనసూయ రాములును చైర్ పర్సన్ గా ఎన్నుకోగా,7వ వార్డుకు చెందిన కౌన్సిలర్ సరళను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ అనసూయ రాములు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్ సభ్యులకు, శాసన సభ్యులు మందుల సామేల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోదు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకూర్తి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల్లో పటిష్టమైన నిఘా

**సూర్యాపేట కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

**ప్రజాపక్షం/సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల్లో పటిష్టమైన నిఘాతో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండితో పాటు ఇతర వస్తువులను పట్టుకొని బాధితులు ఆధారాలు గ్రీవెన్స్ కమిటీకి అందజేస్తే పరిశీలించి 24 గంటలలోపు తిరిగి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని, జిల్లాలో అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని తెలిపారు. ప్రజలు అందుకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ. 143.63 లక్షలు, మద్యం 11389.75 లీటర్లు కాగా వాటి విలువ రూ. 46.36 లక్షలు, 12 వాహనాల విలువ రూ. 3.39 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ. 113.63లక్షలు, ఇతర వస్తువుల వివరాలు రూ. 72.07 లక్షలు మొత్తం 379.30 లక్షలు ఉంటుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ప్రతిష్టాపన మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నేరేడుచర్లః** పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం కరపత్రాన్ని శనివారం ఆలయ కమిటీ వారు ఆవిష్కరించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో దాతల సహకారంతో రూ.4కోట్లతో నిర్మించిన కోదండ రామాలయ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 19,20,21 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, కొణతం సత్యనారాయణరెడ్డి,రాచకొండ రాంమోహన్‌రావు,రాచకొండ నాగమాధవ్, నాగండ్ల శ్రీధర్,గోపాలరెడ్డి, యడవెల్లి వెంకటరెడ్డి, పులిజాల రమణారావ, ఉప్పల కృపాకర్, మురారిశెట్టి రమేష్, గోళ్ల సుధాకర్, టిఎన్ స్వామి,ఈగ శ్రీనివాసరావు,దొంతిరెడ్డి రమణారెడ్డి, మానుకొండ రామ్‌రెడ్డి,జింకల భాస్కర్ పాల్గొన్నారు.

## జానజాతర సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/నడిగూడెం :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న జనజాతర సభకు మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.సభకు తరలివెళ్తున్న వాహనాలను మండల కేంద్రంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, ఎక్లాస్ఖాన్ పేటలో దేవబత్తిని రమేష్,అబ్బిరెడ్డి నాగిరెడ్డి,రామాపురంలో బూత్కూరి వెంకటరెడ్డి, రత్నవరం,తెల్లబెల్లి,వల్లాపురం,చాకిరాల, శ్రీరంగాపురం, కేశవాపురం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు సభకు తరలివెళ్లినట్లు ఎంపిటిసి గుండు శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**ప్రజాపక్షం / నార్కెట్ పల్లి :** 75 వ వార్షిక ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ను పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆరోగ్య సిబ్బందికి ఆటల పోటీలను నిర్వహించి గెలిచిన వారికి మెమోంటోలను అందజేశారు. అదేవిధంగా నా ఆరోగ్యం నా హక్కు అంశం పై సదస్సు ను నిర్వహించారు. ఆరోగ్యశాఖ లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి చౌటుప్పల్ కు చెందిన రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో సిబ్బందిని శాలువ తో సన్మానించి జ్ఞాపికాలను అందజేశారు.

## మహాసభకు బయలుదేరిన ఆలేరు నాయకులు

**ప్రజాపక్షం/ఆలేరు :** తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభకు ఆలేరు పట్టణ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సుంకరి విక్రమ్, విజయ్, ఉప్పలయ్య, మహేష్, భాస్కర్, ప్రకాష్ రెడ్డి, అంజి, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అందరికీ న్యాయం



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగే జన జాతర బహిరంగ సభకు బస్సును ఏర్పాటు చేశారు. ఈ సభకు నందికొండ మున్సిపాలిటీ నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు,యువత తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పాత్ర కీలకం కాబోతుంది అని, రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం పార్టీ ఎన్నికల తమ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి, ఆ తరువాత ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోను కూడా విడుదల చేస్తారని. అందరికీ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, దేరంగుల కృష్ణ ,తిరుపతివెంకటేశ్వర్లు, గుడిసె రాజు, తల్వార్ శేఖర్, ప్రేమకుమార్, రాజశేఖర్, నరసింహ, వెంకీ,దేరంగుల నాని,వినయ్ పాల్గొన్నారు.

# దినసరి వేతనం సక్రమంగా అమలుచేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల :** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పనికి దినసరి వేతనం రూ. 300 ను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనిని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులకు పెద్ద ఎత్తున కోత విధించిందని వివరించారు. దేశ సంపద ఒక్క శాతం మంది చేతిలోనే కేంద్రీకృతం అయిందని, మెజారిటీ ప్రజలు ఒక్క పూట తిండి దొరక్క ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది గ్రామీణ పేదలు చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక వలసల దారి పడుతున్నారని ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి, నాయకులు లడే రాములు, గుండెపురి యాదమ్మ, ఒర్సు రామచంద్రం, అరూరి తిరుమలయ్య, రామలింగయ్య, అలివేలు, అంజయ్య, నర్మద, తిరుమలేష్, సునిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ఉద్యమం చేస్తామని ఆ పార్టీని మేలు కోల్పేందుకు రైతు భరోసా దీక్ష చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ స్పష్టం చేశారు.శనివారం పట్టణంలోని రంగాధియేటర్‌లో ఎదుట బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన రైతుభరోసా దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలని,కాంగ్రెస్ ఎన్నికల్లో రైతులు ఇచ్చినహామీ మేరకు యాగంగి పంటకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతుందన్నారు.కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ,రైతుబంధు రూ.15వేలు,ధాన్యం,మక్కలకు రూ.500ల బోనస్, రైతుకూలీలకు రూ.12వేలు, కౌలు రైతులకు రూ.15వేలు ఇస్తామని చెప్పిన ఏ ఒక్క హామీ అమలుకాలేదని ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయంలో పంటలు పండటం తప్ప ఎండుడు లేదని స్పష్టం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా తగిన గుణపాఠం చెప్పాలన్నారు.రైతులకు మేలు చేసేదాకా బిఆర్ఎస్ పోరాడుతుందని రైతులు ధైర్యంగా ఉండాలన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యం,బెజవాడ శ్రవణ్,శీలం సైదులు,మామిడి రామారావు,నాగరాజు,గోపాల కృష్ణ, భాగ్యమ్మ, లలిత, నాగమణి, పాండు, ఉద్ధండు, చలిగంటి వెంకట్, బిఆర్ఎస్ అన్ని స్థాయిల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/ మాడుగులపల్లి :** నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలు అఖిల బేగం ఆధ్వర్యంలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రావ్య, ధరణి, యశస్వి, విద్యచరణ్, శివ ప్రసాద్, రామ్ చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## జన జాతర సభకు నాయకులు



**ప్రజాపక్షం/చండూరు :** కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ , ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కర్గే పాల్గొనున్న తుక్కుగూడ జన జాతర సభకు చండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె వెంకన్న , కోడి గిరిబాబు, కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, కడారి లక్ష్మణ్, భూతరాజు ఆంజనేయులు, అబ్బనబోయిన లింగయ్య, సుజాఉద్దీన్, సాపిడి రాములు, బుర్కల ఎలక్షన్,పోలు వెంకట్‌రెడ్డి , మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే విద్యార్థులకు కొత్త ప్రారంభాన్ని సూచిస్తుంది

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ అనేది ప్రీస్కూలర్ జీవితంలో ఒక ప్రత్యేక మైలురాయని ఈ వేడుక వారి అభ్యాసాన్ని మెరుగుపరచుకోని వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించటానికి ఒక గొప్ప అవకాశమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకతో ప్రీస్కూల్ ముగింపును జరుపుకోవడం అనేది విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి విజయాలను గుర్తించడానికి రాబోయే సంవత్సరాల్లో పాఠ్యాంశాలను నేర్చుకునేలా వారిని ప్రోత్సహించడానికి ఇది ఒక అద్భుతమైన మార్గమని ఇది వారి జీవితానికి కొత్త కోణాలను జోడించే కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని ఈ వేడుకలో, ప్రకాశవంత మైన ఉల్లాసంగా ఉన్న విద్యార్థులు తమ చేతుల్లో డిగ్రీలు పట్టుకుని, ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు, కోర్కెలను అర్థం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సు సుపీరియర్ సిస్టర్ బాల ట్రీజ , పూర్వ ఉపాధ్యాయులు చిన్నమ్మ, సుందరి,నిర్మల, ఫాతిమా ఉపాధ్యాయులు ఫహీము న్నీసా, మల్లీశ్వరి,బాలామణి, శాంతి పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** నేటి విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన సూచించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్థానిక జేపీ.గార్డెన్స్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మారుతున్న నేటి సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకోని విద్యార్థి దశలోనే వారిలో నైతిక విలువలు పెంపొందే విధంగా విద్యాబోధన సాగించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల పట్ల, అమ్మాయిల పట్ల సమాజంలో చిన్న చూపు, వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీలలో ఆత్మగౌరవం, మనోధైర్యం పెంపొందించడానికి అనుకూల పరిస్థితులు నెలకొల్పాలని సూచించారు. ప్రముఖ సాహితీవేత్త, మధురకవి కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఒక వ్యక్తి సర్వతోముఖాభివృద్ధి విద్యా అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎన్ఎస్ మణి, డైరెక్టర్లు జెల్లా వెంకటేశం, ఉట్కూరి నరసింహా, ఎండి.అజీమొద్దీన్, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అయితరాజు శ్రీనివాస్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, జానకి, ఉమారాణి, లక్ష్మి దేవి, పునందాస్, వినోద, మహాలక్ష్మి , మానస, విజయలక్ష్మి , కరుణ, మమత, లావణ్య, ఆస్మా, సుమయా, తేజ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఘలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సులలో భారీ ఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## నవోదయలో సీటు సాధించిన సాత్విక



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలోని తెలంగాణ ఎస్సి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న కొర్ర సాత్విక ఇటీవల వెలువడిన నవోదయ ఫలితాలలో చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు విద్యార్థిని తల్లితండ్రులు కొర్ర రవినాయక్‌రాణి తెలిపారు. నవోదయలో సీటు సాధించడంతో తమ కుమార్తె సాత్వికను గురుకుల పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ మంచికంటి రమణమ్మ అభినందించిందని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్

ప్రజాపక్షం/ మాడుగుల పల్లి ః భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పార్టీ పిలుపుమేరకు శనివారం మండలంలోని చెరువుపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 240 లో మాడుగులపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటరెడ్డి జూలకంటి భూపాల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు వీరబోయిన సైదులు యాదవ్, ఇటికాల అనిత తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించాలి



ప్రజాపక్షం/కోదాడరూరల్ ః విద్యార్థులను వారికి ఇష్టమైన అన్ని రంగాలలో ప్రోత్సహించాలని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు.శనివారం మండలంలోని కొమరబండ తేజ విద్యాలయంలో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో క్రీడలు, పాఠ్యేతర అంశాలు సంబంధించిన వివిధ పోటీలకు బహుమతులను ఆయన ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో ఒత్తిడి కన్నా ప్రోత్సాహం ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ రాంబాబు, డైరెక్టర్ సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: సాగునీరందక ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని నల్లగొండ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.శనివారం పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆదేశాలతో రైతు దీక్ష నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాకు వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెన్నబోయిన సైదులు, కడియం వెంకటరెడ్డి, కెఎల్ఎన్‌రెడ్డి,జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్,నగేష్‌రాథోడ్,షేక్ అలీ,అద్దంకి సైదేశ్వరరావు,గుజ్జుల అంజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

# చిన్న పత్రికల సమస్యలు పరిష్కరించాలి




ప్రజాపక్షం/నల్లగొండ ః చిన్న పత్రికలకు నూతన ఇన్ పానెల్మెంట్ ,అక్రిడేషన్ కార్డులుతోపాటు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. నల్లగొండ చిన్న పత్రికల సంఘం కార్యాలయంలో నల్లగొండ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ రేట్ కార్డు గ్రేడింగ్ పెరుగుదల జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగార్లపాటి కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి వెన్నమళ్ళ రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గంగదారి వెంకటేశ్వర్లు, ఏ మదనాచారి, ఫైనాన్స్ కమిటీ మెంబర్ వి సుభాష్ రెడ్డి, గ్రీవెన్స్ కమిటీ మెంబర్ సుధీర్ కుమార్‌లను స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ , జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, ఉపాధ్యక్షులు దోసపాటి ముత్తయ్య, అన్నేబోయిన మట్టయ్య, ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు పెద్ద గోని మధు, మానే శోభన్ బాబు, కొండ నరసింహ స్వామి, కోశాధికారి గుడిపాటి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కుద్బూస్, నటవ కృష్ణారావు , వలిగొండ మల్లయ్య, ఇమ్మడి సందీప్ , కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి బావిలో పడ్డ కారు

ప్రజాపక్షం/ మునుగోడు ః మండల కేంద్రంలో నార్కట్ పల్లి రోడ్డులో కార్మిక నగర్‌కు సమీపంలో ఉన్న మూలమలుపు దగ్గర ఉన్న గోపురం బావిలో కారు బావిలో పడి నలుగురు యువకులు సురక్షితంగా బయటపడ్డ సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేలు గ్రామానికి చెందిన ఒకరు పుట్టపాక గ్రామానికి చెందిన ఇద్దరు చిన్న కాపర్తి గ్రామానికి చెందిన ఒకరు నలుగురు యువకులు కలిసి తమ స్నేహితుని జన్మదిన వేడుకల్లో పాల్గొని మండలంలోని ఊకొండి గ్రామంలో ఉన్న తమ స్నేహితుని ఇంటికి షిఫ్ట్ కార్ నెంబర్ టిఎస్07ఎఫ్‌కె9994 కారులో వెళ్తుండగా



అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది ఈ ప్రమాదంలో గాయపడ్డ యువకులు తమ స్నేహితుల సహాయంతో తాళ్లతో బయటికి తీసి హాస్పిటల్‌కు తరలించారు.

# పురుగుల మందు తాగి 11 ఆవులు మృతి

ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండలం నేరేడుగొమ్ము మండలం బచ్చాపురం గ్రామానికి చెందిన కేతావత్ వెంకట్రాం, కేతావత్ మోతీలాల్, కేతావత్ మోహన్, కేతావత్ కిషన్, కేతావత్ హరియాలకు చెందిన 11 ఆవులు శనివారం ఉదయం మేతకు వెళ్లి అదే గ్రామానికి చెందిన కేతావత్ సతీష్ యొక్క ఆయిల్ పామ్ తోటలోకి వెళ్ళి అక్కడ డ్రమ్ములో పురుగుల మందు కలిపిన నీళ్లు తాగి చనిపోయాయని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని వెటర్నరీ డా. ధనలక్ష్మీ చే చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం నిర్వహిస్తారు. చనిపోయినటువంటి ఆవుల బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## చింతపల్లిలో నగదు పట్టివేత

ప్రజాపక్షం/చింతపల్లి ః దేశంలో లోక్‌సభకు ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో కోడ్ అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో స్థానిక పోలీసులు, ఎస్ఎస్‌టి బలగాలచేత మండల పరిధిలోని రాష్ట్ర రహదారిపై గత కొన్ని రోజుల నుండి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద ఎస్ఐ యాదయ్య తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన మల్లం వెంకటయ్య గౌడ్ ఒక లక్ష రూపాయలు, అదేవిధంగా గొడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో దేవరకొండ మండలం, మదమడక గ్రామానికి చెందిన నారబోయిన శ్రీకాంత్ ఐదులక్షల రూపాయలను ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ పట్టుబడ్డారు. నగదును ఎస్ఐ స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి నల్లగొండ డిటిఓకు అప్పగించడం జరిగింది. ఎవరయినా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదయ్యహెచ్చరించారు.



## మాదిగలను మోసం చేస్తున్న ప్రభుత్వం



ప్రజాపక్షం/కోదాడ ః రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజుమాదిగ,రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్‌లు అన్నారు. శనివారం ఎంఎస్‌పి, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12శాతం ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపి సీటు ఇవ్వకుండా రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాన్ని యావత్ మాదిగజాతి గమనించాలన్నారు. మాదిగ జాతికి అన్యాయం అన్యాయం చేయాలనుకునే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయాలని హెచ్చరించారు. మాదిగలకు జనాభా పరంగా రావాల్సిన ఎంపి సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యలమర్తి రాము, ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ,మల్లెపంగు సూరిబాబు, కొండపల్లి సూర్యప్రకాష్,మెరిగ రామారావు,బచ్చలకూరి వెంకన్న, ఇరుగు శ్రీరాములు,ఏపూరి గోపి,కుడుముల వెంకట్,రాయల గోపి,కొండపల్లి సూరిబాబు, పిచ్చయ్యలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




ప్రజాపక్షం/కోదాడరూరల్ ః మండలంలోని మంగల్‌తండాలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన రహితంగా కూరగాయలు సాగు చేయవచ్చని తెలిపారు.రోజురోజుకు రసాయన ఎరువులు వాడటం వలన నేలలో సారం తగ్గిపోతుందన్నారు. రసాయన పురుగు మందులు ఉపయోగించడం వలన మధుమేహం,రక్తపోటు,గుండెపోటు,క్యాన్సర్ వంటి జబ్బులు సోకుతున్నాయన్నారు.పెట్టుబడి లేకుండా మనకు అందుబాటులో ఉన్న సహజసిద్ధ పద్ధతులతో కూరగాయలు సాగుచేయవచ్చన్నారు.భూసారం పెరగాలంటే పశువుల పెంట,ద్రవ జీవామృతం,ఘన జీవామృతం వాడాలని, చీడపీడల నివారణకు వేపగింజల ద్రావణం,నీమాస్త్రం,దశపత్ర కాషాయం , పలురకాల ద్రావణాలను వాడి సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. రసాయన ఎరువులు వాడకుండా సాగుచేసిన కూరగాయలకు మార్కెట్‌లో అధనపు ధర లభిస్తుందన్నారు.కార్యక్రమంలో రైతుల బాలు, వెంకటేశ్వర్లు, సైదా పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగసభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు




ప్రజాపక్షం/నేరేడుచర్ల ః రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు మండలం నుండి ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పెద్ద తరలి వెళ్లారు.బహిరంగ సభకు తరలివెళ్తున్న వాహనాలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చినవెంకటరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మచ్చ శ్రీను,చింతమల సైదులు,ఆకారపు వెంకటేశ్వర్లు, వి.కృష్ణయ్య, కృష్ణమూర్తి, అజయ్, సురేష్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిని పరామర్శించిన ఎంఎల్ఏ వేముల



**ప్రజాపక్షం/ రామన్నపేట :** గుండె ఆపరేషన్ చేయించుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి మల్లారెడ్డిని ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, చిట్యాల కనక దుర్గ, దేవాలయం కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు, ఎర్ర శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేదీప్య హై స్కూల్‌లో ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** స్థానిక దేదీప్య హై స్కూల్‌లో రంజాన్ సందర్భంగా ముస్లిం టీచర్స్‌కు, విద్యార్థులకు దేదీప్య యాజమాన్యం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పాఠశాల అనేది సర్వమత సమ్మేళనం అన్ని మతాల పిల్లల కోసం ప్రతి సంవత్సరం అన్ని పండుగలు పాఠశాలలో జరుపుతామని కరస్పాండెంట్ శేషగిరి రావు అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ శేషగిరి రావు డైరెక్టర్ రంగారావు, రూప రమ్య, శంకర్, వీరు, జ్యోతి, రిజ్వాన, హుస్సేని, నాజియ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సభకు తరలిన మోటకొండూరు కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** తుక్కుగూడలో జరిగే జనజాతర సభకు మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా బయలుదేరి వేల్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ శాఖల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిని సన్మానించిన గ్రామీణ వైద్యులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన వైద్యాధికారి పాపారావును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఈ జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆధ్వర్యంలో మండల వైద్యులతో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, సీనియర్ గ్రామీణ వైద్యుడు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నెం శివకుమార్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బైటక్ నిర్వహించారు. కాగా రేవనపల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి పార్టీ జెండా ఆవిష్కరించారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ విభాగం అధ్యక్షుడు గంజి బస్వలింగం, కిసాన్ మోర్చ అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, మాజీ సర్పంచ్ నోముల గణేష్, ఏలే శ్రీనివాస్ సీత లక్ష్మణ్, చెరుకు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, యువమోర్చా అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, ఎర్రవల స్వామి, గోదాసు ఈశ్వరయ్య, శేఖర్, నారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పిఒ ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఒలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొననున్న అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అధికారులంతా కలిసికట్టుగా పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి కృష్ణ, మండల విద్యాధికారి పి.నాగవర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనీ డాక్టర్ ఎస్ వి.రామరాజు, యు.బిక్షమయ్య పాల్గొన్నారు.

## వడ్లకు రూ.500 బోనస్, పంటనష్టం చెల్లించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు, ప్రజలకు 5 సంవత్సరాల గోసలు తప్పవని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని రైతుబజార్ సమీపంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వడ్లకు రూ.500 బోనస్, పట్టనష్టాన్ని చెల్లించాలని కోరుతూ శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ఏలాంటి ధర్నాలు, నిసనలు లేకుండా ప్రజల సమస్యలు తలేత్తకుండా సాఫీగా పాలన సాగిందని, మరల రోడ్లపైకి వచ్చి నిరసనలు చేసే కష్టం వస్తదనుకోలేదని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు, ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా మాజీ కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం వారి పదవులు, పార్టీ పటిష్టకు. పనిచేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం నీటితో ఈ ప్రాంతం గత పది సంవత్సరాల నుంచి జలకళతో ఉంటే ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే కాళ్వేరంలో నీరున్న వదలకుండా పంటపొలాలు ఎండగట్టిన పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదనని ప్రశ్నించారు. కాళేశ్వరం నీటిని వదిలేతే వచ్చే కరెంట్ బిల్లు కట్టాలనే సాకుతో కాళేశ్వరంపై అవాక్కులేవనెత్తారనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలుచేయాలని ఊసే లేదన్నారు. రైతులకిచ్చిన రూ.2లక్షల రుణమాపీ, రూ.500 బోనస్, రూ.25వేల పంట నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, పుట్ట వీరేష్, నితీష్, ఎనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, పట్టణ, మండలాధ్యక్షులు ఏవి.కిరణ్ కుమార్, జనగాం పాండు, సుధాకర్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మొగుళ్ల శ్రీ నీవాస్, జైపాల్ రేడ్డి, రాచమల్ల రమేష్, ఇట్టబోయిన గోపాల్, భూపాల్ రెడ్డి, ప్రభాకర్, తాడూరి బిక్షపతి, వెల్దుర్తి రఘునాథ్, రమేష్, జహంగీర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, జె శేఖర్ రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు. రాబోయే రంజాన్ ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్జీవోస్ జిల్లా కోశాధికారి మేడి జయరాజ్, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు ముజుముద్దీన్, మాజీ అధ్యక్షులు ఏడు దొడ్ల. వెంకట్రాంరెడ్డి, రమేష్ లక్ష్మయ్య, మైనార్టీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందడమే బిజెపి లక్ష్యం

**ప్రజాపక్షం/డిండి;** ప్రతి పౌరుడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే బిజెపి లక్ష్యం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో 186, 187 బూత్‌లలో పార్టీ ఆవిర్భావ, టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గంగిడి మనోహర్‌రెడ్డిమాట్లాడుతూ బిజెపి నిర్మాణంతో పాటు మనుగడ కోసం ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగాలు పోరాటం దాగి ఉందని తెలియజేశారు. చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే లక్ష్యంగా అంత్యోదయ సిద్ధాంతంతో పార్టీని అభివృద్ధి పరిచి దేశంలో అత్యధిక మంది ప్రజా ప్రతినిధులు కలిగివుండి ప్రపంచంలోనే 14కోట్ల సభ్యత్వంతో అతిపెద్ద పార్టీగా ఎదగడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుపోయి బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ప్రజల వద్దకు తీసుకుపోయి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి 400 సీట్లు గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. దేశం కోసం మోడీ కోసం మనం అనే నినాదంతో పనిచేసి రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని అదే విధంగా 2047 వరకు మన దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంచే విధంగా మనం అందరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, జిఇల్లా కార్యదర్శి సుధాకర్, అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జీ భాస్కర్, నాయకులు కొండల్, నరేష్, సాయి కుమార్, జంగయ్య, విజయ్, రమేష్, మల్లేష్, నవీన్, ఆంజనేయులు, సుధాకర్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారుల ఒకరోజు శిక్షణ

**ప్రజాపక్షం/వలిగొండ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం వలిగొండ మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్స్ ఆలకుంట శ్రీనివాస్, యడవల్లి బిక్షమయ్య, బద్దం సంజీవ రెడ్డి, నరేందర్ రెడ్డి గార్లచే పోలింగ్ ఆఫీసర్స్‌కి స్థానిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పర్యవేక్షణలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి భువనగిరి ఆర్డీవో అమరేందర్ పాల్గొని పోలింగ్ ఆఫిసర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో పూర్తి సమాచారం తెలుసుకొని ఎలక్షన్ విధులు సక్రమంగా నిర్వహించగలరని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాద్ రెడ్డి, ఎంఆర్‌ఐలు కరుణాకర్ రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ తుక్కుగూడలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బీబీనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతరకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లినట్లు మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలో సభకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు తరలి వెళ్లే ముందు మాజీ సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ జిల్లా నాయకులు పొట్టొల్ల శ్యాంగౌడ్, శిరీష్ రెడ్డి, మండల జెడ్పిటిసి గోలి ప్రణీతా పింగళి రెడ్డి, ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపిటిసిలు బండారు ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు రక్తాని కృష్ణ, డి.చందు నాయక్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులు ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** త్వరలో జరగనున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో పోలింగ్ అధికారులు బాధ్యతగా సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన ఓపిఓ ఇతర పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాల, నియమావళి పట్ల తగు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సమయాల్లో బూత్‌ల వద్ద సెకండ్, థర్డ్, ఫోర్త్, షిప్ పోలింగ్ ఆఫీసర్స్ యొక్క విధులూ చేయాల్సిన పనులు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల శిక్షణ ఇచ్చారు. ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను సక్రమంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దారు నాగేశ్వర రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు ఓపిఓలు ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జెండాను బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏర్పడి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బిజెపి పార్టీ 44వ ఏళ్ల చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, కార్యదర్శి వైజయంతి గారు, పాదరాజు ఉమ శంకర్‌రావు, కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్, అధికార ప్రతినిది రమేష్,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కౌన్సిలర్ ఉదయగిరి విజయ్, రత్నపురం శ్రీశైలం, వల్లం శెట్టి నాగేష్, ఎంగిలి లక్ష్మణ్, కిషన్ జి, ఎదగాని సంతోష్, పల్లె పాట వేణు, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : బిజెపి జిల్లా అధ్యక్షడు బొబ్బ భాగ్యరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి అధ్యక్షతన 44వ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడులను శని వారం ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్ బిజెపి జెండాను ఆవి ష్కరించారు.అదే విధంగా బూత్ స్వశక్తి కార్య క్రమంలో భాగంగా బూత్‌నెంబర్ 205లో టిఫిన్ బైటక్ కార్యక్రమంలో నరేష్ మాట్లా డుతూ ప్రతి బూత్ అధ్యక్షుడు,కార్యకర్తలు తమతమ బూత్‌లలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉమామహేశ్వరరావు,ధేనుమ కొండ రామరాజు,గుండా గోపి,నకిరేకంటి రాంబాబు,కొల్లోజు నాగేంద్రచారి,దేవిశెట్టి మురళి,సోమరాజు,యుగం ధర్,చారి,కార్తీక్,రామకృష్ణ పాల్గొన్నారు.

## భువనగిరిలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం



ప్రజాపక్షం/ఆలేరు : బిఆర్ఎస్ పార్టీ భువన గిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు తథ్యం అని పార్టీ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. పార్టీ క్యాడర్ గ్రామాలలో ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ఎంపీ అభ్యర్థి మల్లేశం లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కంతి మహేందర్, పార్టీ జిల్లా నాయకులు మొరిగాడి అశోక్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

ప్రజాపక్షం/నాంపల్లి ; మండల పరిధిలోని మహమ్మాదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఏరెడ్ల వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తనకు గుర్తింపు లేదని మనస్థాపంతో శనివారం కాంగ్రెస పార్టీ సభ్యత్వానికి, సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ప్రజాపక్షం/చండూరు : ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రైతాంగ సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభు త్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని మునుగోడు మాజీ ఎంఎల్ఎ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కాంగ్రేస్ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మునుగోడు నియోజ కరవ్గం చండూరు మండల కేంద్రంలో మాజీ ఎంఎల్ఎ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి రైతు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా కెసిఆర్ రైతు కష్టాలు తెలిసివా డిగా రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నారని అన్నారు. మోస పూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండ కాలయాపన చేస్తూ వస్తుందని విమర్శించారు. ఏ ఒక్క రోజు కూడ కాంగ్రేస్ ప్రభుత్వం వ్యవసాయ రంగం పై సమీక్ష చేయలే దని అన్నారు. వరి ధాన్యానికి 5వందలు రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బంధు ఎకరాకు 10వేల నుండి 15వేలు పెంచుతాం అని ,అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకే దఫాలో 2లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి మూడు నెలలు దాటిన అమలు చేయ కుండ రైతులను మోసం చేశారని అన్నారు.ఆరు గ్యారంటీ లను అమలు చేయకుండ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రేస్ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నా రని, ఇచ్చిన హామీలను నేరవేర్చకపోతే బిఆర్ఎస్ ప్రజల పక్షాన, రైతుల పక్షన ఉండి పోరాడుతుందని రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరింస్తూ రానున్న ఎన్ని కల్లో బిఆర్ఎస్‌దే విజయం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కల్లు గాత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, మునగాల నారాయణరావు, చండూరు జడ్‌పిటిసి కర్నాటి వెంక టేశం, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, గుర్రం వెంకట్‌రెడ్డి, కోడి వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, పెద్దగోని వెంకన్న, భూతరాజు దశరథ, బొడ్డు సతీష్‌గౌడ్, మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు



ప్రజాపక్షం/దేవరకొండ; రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతు బంధు 15వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12వేలు, కైలు రైతులకు 15వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయ కపోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రవీంద్రకుమార్ మాట్లాడుతూ వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, వారి కుటుంబాలను ఏ మంత్రి పరామర్శించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎండిన పంట పొలాలను చూడడా నికి రారని, కరెంటు లేదు, నీళ్ల లేవు, చివరికి రైతులకు కన్నీళ్లే మిగిలాయని అన్నారు. పంట నష్టపోయిన రైతు లకు ఎకరాకు 25వేల పరిహారం చెల్లించాలని, చనిపో యిన రైతుల కుటుంబాలకు 20లక్షల పరిహారం ఇవ్వా లని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, రాజకీ యాలు, చిల్లర మాటలు మాని, రైతులను ఆదుకోవాలని, మమ్మల్ని తిట్టడం కాని రైతులను ఆదుకోండని అన్నారు. కాంగ్రెస్, బిజెపి దొందూ దొందే అని కేసీఆర్ రైతుల దగ్గ రికి వస్తున్నాడు కాబట్టి బిజెపికి రైతులు ఇప్పుడు గుర్తోస్తు న్నారని అన్నారు. మీతో చెప్పుతో కొట్టించుకోవడానికి రైతులు మిమ్మల్ని గెలిపించారని కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండుడు లేదని కాంగ్రెస్ వచ్చింది కరువొచ్చిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని, మాట తప్పిన మీకు మళ్ళీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదని అన్నారు. రైతులకు మేలు చేసే దాకా బిఆర్ఎస్ పోరాడుతుందని, రైతులు ధైర్యంగా ఉండాలని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం



ప్రజాపక్షం/సూర్యాపేట : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారంలో రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్‌లు అన్నారు. శనివారం హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే జన జాతర బహి రంగ సభకు తరలి వెళ్తున్న వాహనాలను వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని భారీ మెజార్టితో గెలిపిస్తామని అన్నారు. సూర్యాపేట నియోజక వర్గంలో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సారధ్యంలో భారీ మెజార్టీ ఇస్తా మన్నారు. జన జాతర సభకు సూర్యాపేట నుండి 80 బస్సులు, 250 కార్లలో కాంగ్రెస్ శ్రేణులను తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దీలిప్ రెడ్డి, బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, పొలగాని కవిత బాలుగౌడ్, ఎలిమినేటి అభి నయ్, పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, చెంచల శ్రీనివాస్, రెబల్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బయో సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శంభుని రాధాదుర్గ శనివారం పాఠశాలలో జరిగిన పదవీ వీరమణ సన్మాన కార్యక్రమానికి హజరై ఆయన మాట్లా డారు.గత 34 సంవత్సరాలుగా రాధాదుర్గా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని,ఎన్నో పదవులను కూడా అలంకరించారన్నారు.వివిధ పాఠశాలలో అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు.ఆమె శేషజీవితం ఆయు రా రోగ్యాలతో వర్ధల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాధాదుర్గను ఉపాధ్యాయులు శాలు వాలు,మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎం.డి లతీఫ్, జయవాణి,అత్తిలి వెంకటేశ్వర్లు,బొల్లా వెంకటేశ్వర్లు,దేవదానం,అప్పయ్య,లలిత ,రంగారావు, పెను గొండ శ్రీనివాస్,హెచ్ ఎంలు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బంధుమిత్రులు పాల్గొ న్నారు.



## తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి బస్సులు, కార్లతో పాటు వివిధ వాహనాలలో తుక్కుగూడ బాట పట్టారు. దీంతో నల్లగొండ పట్టణం నుంచి నార్కట్పల్లి వరకు రోడ్డు బహిరంగ సభకు వెళ్లే వాహనాలతో కిక్కిరిసిపోయాయి. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి వాహనాలు ర్యాలీగా తరలి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు,సూరెడ్డి సరస్వతి, దుబ్బ రూపా, లలిత,పలువురు కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/గుండాల; శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఛలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్ళారు. ఈసంద ర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి మాట్లా డుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుపొందడం జరుగుతుందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రజాపక్షం/వేములపల్లి : వేములపల్లి మండలం నుండి భారీ ప్రభంజనం తో తుక్కుగుడ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. మండలంలోని ఆమనగల్లు గ్రామంలో మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు న్యాయం జరిగే విధంగా రూపకల్పన చేస్తూ తెలంగాణలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు ప్రకటించబోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మెరుగు జాని మాజీ వార్డ్ నెంబర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల సైదులు, పెరుమాళ్ళ.జోజి,కొండ వెంకన్న,మెరుగు అరుణ్ కుమార్,శ్రీను,విజయ్, చిన్న ప్రవీణ్,గంగయ్య,లోండ సతీష్, యాపెత్, సురేష్,తిమోతి, బంటు వెంకటేష్, మెరుగు ఎల్లయ్య, సీని యర్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రజాపక్షం/నాంపల్లి; శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తుక్కుగూడ జన జాతర భారీ బహిరంగ సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. సభకు తరలిన వారిలో నాంపల్లి జెడ్పిటిసి ఏవిరెడ్డి, మండల అధ్య క్షులు కత్తి రవీందర్‌రెడ్డి, జిలాల నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, సంజీవరెడ్డి, పానుగంటి వెంక టయ్య, జగన్మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటి సిలు, వార్డు సభ్యులు శాఖా అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుకు కన్నీరు



ప్రజాపక్షం /నల్లగొండ : వంద రోజుల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ నికి కరెంటు లేదు, పంట పొలాలకు నీళ్లు లేక రైతులకు కన్నీళ్లే మిగి 200మంది చనిపో యారు అని నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ వారు రైతులకు ఇచ్చిన హామీలు 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ రైతు దీక్షలో కనగల్ ఎంపీపీ కరీమ్ పాషా, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభి మన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారాయణ,బకరం వెంకన్న, కాంచనపల్లి రవీంద ర్రావు,ప్రముఖ కవి గాయకుడు చింతల యాదగిరి, కౌన్సిలర్ లు, యామా కవితా దయాకర్ మారగోని గణేష్,నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.